
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 11, ఆగస్టు, 2025





## పేదవర్గాలకు ఉచిత వైద్యశిబిరం
# అభినందనీయం

- మారుమూలపల్లెలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువచేయాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కెసిఓఏ క్లబ్బులో కేర్ ఆస్పత్రుల వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం ఆర్సీ ,సూర్య (మేజర్ న్యూస్) -** ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు, పేదవర్గాలకు వైద్యాన్ని అందించేందుకు ముందుకురావడం అభినందనీయమని, ఆర్ధిక స్తోమత లేని ప్రతి ఒక్కరు వివిధ సంస్థలు ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం వారు పట్టణంలోని కెసిఓఏ క్లబ్బులో ఆదివారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. 2వ పేజీలో...






## మహిళలపట్ల భక్తి, విశ్వాసాన్ని ప్రతిబింబించే పండుగ బోనాలు

- శ్రావణమాస బోనాల పండుగ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- కొత్తగూడెంలో ఘనంగా శ్రావణమాస బోనాల జాతర

**కొత్తగూడెం ఆర్సీ ,సూర్య (మేజర్ న్యూస్ ) :** మహిళల పట్ల భక్తిని, విశ్వాసాన్ని, నమ్మకాన్ని ప్రతిబింబించే పండుగ శ్రావణ మాస బోనాల పండుగ అని, మహిళల ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు అనాదిగా జరుపుకుంటున్న బోనాల పండుగని నేటితరం సైతం రెట్టింపు ఉత్సహంతో ప్రతీఏటా జరుపుకోవడం అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. 2వ పేజీలో...

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగులు పంపిణీ



8లో

## ఆదరణ సేవ ఫౌండేషన్‌లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం







**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమైదయండ్ ముఖ్య అనుచరులు రేపాకుల రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మధిర పట్టణంలోని ఆదరణ సేవా ఫౌండేషన్ లో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి ఆదివారం అన్నదాన నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి అన్నదానానికి కావలసిన ఏర్పాటను చేసిన రామకృష్ణ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు రామకృష్ణ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.













## పేదవర్గాలకు ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ వైద్యశాలల్లో సరైన వైద్యం అందక, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించే స్తోమత లేక అనారోగ్యంతో తమ జీవితాలను గడుపుతున్నారని, కొందరు ప్రాణాలు వదులుతున్నారని, ఈ పరిస్థితిలో కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్యులు మానవీయ కోణంలో పేదలకు వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. వైద్యాన్ని వ్యాపార కోణంలో మలుచుకునే విధానానికి స్వస్తిపలకాలని సూచించారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఆ దిశగా అడుగులువేయడం అభినందనీయమని, ఈసిజి, టూడీ ఏకో, జిఆర్బిఎస్, లిపిడ్ ప్రొఫైల్ తదితర విలువైన సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకురావడాన్ని స్వాగతిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, శిబిరం కోఆర్డినేటర్ డాక్టర్ వి సూర్యప్రకాశరావు, స్థానిక వైద్యులు నాగరాజు, బిఎస్ఎన్ఎల్ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపట్ల భక్తి, విశ్వాసాన్ని ప్రతిబింబించే పండుగ బోనాలు

మొదటి పేజీ తరువాయి

శ్రావణమాస బోనాల పండుగ సందర్భంగా ఆదివారం పోచమ్మతల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని లేపాక్షి సెంటర్ నుంచి లక్ష్మీదేవిపల్లి పోచమ్మ తల్లి దేవాలయంవరకు బోనాలతో మహిళలు భారి ర్యాలీ నిర్వహించారు. జాతరను ప్రారంభించిన అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ మహిళలు ఈ ఉత్సవంలో చూపించే భక్తి, శ్రద్ధ మన సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేస్తుందని, మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగలు తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. సమాజంలో స్త్రీల భద్రత, గౌరవం, సమానత్వం కోసం మనమందరం కలిసికట్టుగా కృషిచేయాలని, ఈ బోనాల పండుగ ప్రతి ఇంటికి 'సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం 'తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పల్లా రాజనర్సు, రాచర్ల శ్యామ్, అభిరాం, కళ్యాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – ఇల్లందు మండలం మాణిక్యారం గ్రామంలో ప్రతి ఏడాది నిర్వహించే శ్రావణమాస బోనాల వేడుకలో భాగంగా గ్రామప్రజల ఆహ్వానం మేరకు ఆదివారం నిర్వహించిన బోనాల వేడుకకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళ సోదరిమణులతో కలిసి బోనం ఎత్తిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపిపి మండల రాము, చెన్నూరి క్రిష్ణ, చెన్నూరి శ్రీను, కాకటి భార్గవ్, ఉప్పాల ఉపేందర్, నెల్లూరి వెంకటేశ్వర్లు, నాగటి అజయ్, గడదాసు వెంకన్న, చందా శ్రీను, కోడి మల్లయ్య, కటకం నాగేశ్వరావు, సప్పిడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా యాత్ర మండల స్థాయి ఏర్పాటు



టేకులపల్లి. సూర్య (మేజర్ న్యూస్) – టేకులపల్లి మండలం భారతీయ జనతా పార్టీ మండలం అధ్యక్షులు తేజావత్ శంభూ నాయక్ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర మండల స్థాయి సమావేశం ఆదివారం ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు .స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా (ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం తిరంగా యాత్ర మండలం స్థాయి కార్యకర్తల కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి భూక్య శ్రీను నాయక్ మాట్లాడారు. ఈనెల 15 కు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని, ఈ బాధ్యత ప్రతి కార్యకర్త,భూత్ అధ్యక్షులు, సినియర్ నాయకులు, సర్పంచ్, యం పి టి సి, జడ్ పి టి సి ఆశావహులు తీసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి మోడి చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ, ఇటీవల జరిగిన పహాల్గవ్ దాడికి ప్రతీకారంగా, ఆపరేషన్ సింధూర్, ద్వారా పాకిస్తాన్ మీద మన ఆర్మీ సాధించిన విజయాన్ని గుర్తుకు చేసుకొని ,ప్రతి ఒక్క పౌరుడు స్వచ్ఛందంగా ముందుకు ,వచ్చేలా పిలిపునివ్వాలని ,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు వి.హతిరం నాయక్, పూన్య నాయక్,రవి రాథోడ్,జిల్లా కన్వినర్ బాలాజీ నాయక్,వెంకటేశ్వర్లు,పార్టీ సీనియర్ నాయకులు ద్రావ్ సింగ్, సత్యం, ఇస్లావత్ రాములు నాయక్, మండలం ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, నాగేందర్ నాయక్ మండలం నాయకులుప్రసాద్, రాందాస్, అప్పారావ్, అన్వేష్, మూర్తి,రాజు నాయక్, మహిళా నాయకురాలు బోడ గంగాబాయి తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ నిర్వహించిన పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్..





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా స్టేషన్ లో ఉన్న రికార్డులను పరిశీలించి ప్రస్తుత ఉన్న కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు స్టేషన్ పరిధిలోని కేసులను త్వరగతిన పరిష్కార దిశగా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు ఈ క్రమంలోనే సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు రెడ్డి, స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## మొద్దుల గూడెంలో గడపగడపకు కాంగ్రెస్ నాయకులు..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు దొడ్డా భాస్కరరావు ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ నాయకులు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు ఈ క్రమంలోనే ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామంటూ ప్రజలకు భరోసా కలిగిస్తున్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వ ఫలాలు అందరికీ అందేలా చూస్తామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోరంపూడి వెంకటేశ్వరరావు, బాల శేషుబాబు,దొండపాటి రామారావు, బొగ్గ శివ, పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకురాలికి నివాళులర్పించిన దిండిగల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా..





దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) తెలంగాణ ఉద్యమ నాయకురాలు తూత నాగమణి అనారోగ్యంతో ఆదివారం మరణించడంతో ఆమె భౌతిక కాయానికి మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామంలోని నాగమణి నివాసంలో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్,ఉద్యమ నాయకుడు గాజుబోయిన ఏసుబాబు,మాజీ పట్టణ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, యార్లగడ్డ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిదేవుడు విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

### రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ ) – ఆదిదేవుడు విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలనీ, అందరికీ శుభం జరగాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాత పాల్వంచ గడియకట్టలోని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల పనులు ప్రారంభం సందర్భంగా ఆదివారం కర్రపూజ జరిపారు. ఈ కార్యక్రమంలో కొత్వాల అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏ పనైనా ప్రారంభానికి ముందు గణేష్ పూజ చేస్తే ఎలాంటి ఇబ్బందులు జరగకుండా మంచి జరుగుతుందన్నారు. నిర్వాహకులు గణపతి ఉత్సవాలను నియమనిష్టలతో జరిపి దైవ కృపకు పాత్రులు కావాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో గడియకట్ట పెద్దలు బి శేషగిరిరావు, బి పాపారావు, ఏ భాస్కర్, వి రమేష్, ఎం శరత్, ఆర్ మల్లేష్, ఏ వెంకట్రావు, వినయ్, కె బాబురావు, పి నాసరయ్య, తోపాటు ఉత్సవ కమిటీ సభ్యులు జి వెంకటేశ్వర్లు, బి అన్వేష్, జి ప్రవీణ్, బి సాగర్, కె నాగరాజు, బి ప్రశాంత్, పి బాలాజీ, కే రఘు, బి జగన్, బి బాలా, ఆర్ శంకర్ రెడ్డి, ఎం రమేష్, కాలనీ మహిళలు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకురాలు తూత నాగమణికి నివాళులర్పించిన మాజీ జెడ్పిటిసి పైడి



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి ఉద్యమానికి ఊపిరి పోసిన తూత నాగమణి అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు ఆమె మరణ వార్త తెలుసుకున్న ఖమ్మం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామంలో ఆమె నివాసానికి చేరుకొని నాగమణి పార్థివదేహానికి ఘనంగా నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు తెలంగాణ ఉద్యమ నాయకురాలిగా ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు నివాళులు అర్పించిన వారిలో బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, బీ ఆర్ యస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి సకాలంలో హాజరుకావాలి




కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ ) - నేడు కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## పోచమ్మ తల్లికి శ్రావణ మాస బోనాలు సమర్పించిన మహిళలు





చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) మండలంలోని ధన్బాద్ గ్రామపంచాయతీలో గ్రామ పొలిమేరలో కొలువై ఉన్న పోచమ్మ తల్లికి మహిళలు, పెద్దలు ఆదివారం శ్రావణమాస బోనాలు సమర్పించారు. ధన్బాద్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో డోలు, డప్పుల వాయిద్యాలతో మేళ తాళాలతో, ఎంతో ఘనంగా వివిధ రకాల ప్రసాదాలతో అమ్మవారికి వాయినాలు ఇచ్చి ప్రతి ఇంటిని అష్టైశ్వర్యాలతో సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండేలా మమ్ములను దీవించమని కోరారు. మహిళలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికీ మేకను బలిగా సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ధన్బాద్ గ్రామ పెద్దలు కీర్తి రవీందర్,నాగేష్, సరయ్య,సీతారాములు, రచ్చ రవి, బంటి, సరేల సాయి, కడలి శ్రీనివాస్, నరేష్, శ్రీరాములు, రాము, నగేష్, జార్జి, ఈశ్వర్, నాగ,సౌజన్య, నాగలక్ష్మి,పద్మ, శివ శృతి నాయక్, తులసి, శ్రీదేవి నాయక్, కీర్తి రాజ్యలక్ష్మి,అశ్విని, సుజాత, శ్రీదేవి, భవ్య, తులసమ్మ, తార, తరుణి, మౌనశ్రీ, పాల్గొన్నారు.

## బిరెల్లి లక్ష్మి చిత్రపటానికి బిఆర్ఎస్ నేత గిరిబాబు నివాళి



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) జూలూరుపాడు గ్రామానికి చెందిన బిరెల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతొ మరణించారు.లక్ష్మి దశదిన కార్యక్రమాన్ని ఆమె కుమారుడు బిరెల్లి శాసయ్య జూలూరుపాడులోని వారి నివాసంలొ నిర్వహించారు.లక్ష్మి దశదిన కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్)పార్టీ వైరా నియోజకవర్గ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు హాజరైయ్యారు.బిరెల్లి లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె కుమారుడు శాసయ్య ను వారి కుటుంబ సభ్యులను గిరిబాబు పరామర్శించారు.ఈ కార్యక్రమంలొ సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి,రెడ్డిబోయిన రాము,తాళ్లూరి రామారావు,వెంకటేశ్వర్లు, నిమ్మటూరి రాఘవులు,షేక్ నాగుల్ మీరా,భూక్యా దేవిలాల్ నాయక్,పురస్తపురపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 23 వసంతాల అనంతరం కలసిన పూర్వ విద్యార్థులు

### విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సత్కారం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - పట్టణ పరిధిలోని గట్టాయిగూడెం ప్రభుత్వ పాఠశాలలో 2002-03 విద్యాసంవత్సరంలో ఏడవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు 23 వసంతాల అనంతరం ఆదివారం ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో నిర్వహించారు.ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వారి, వారి ఫ్యామిలి, పిల్లలతో ఆనందంగా గడిపి భోజనం చేసారు. పాఠశాలలో గడిపిన మధురశ్రృతులను గుర్తుచేసుకున్నారు. ఉపాధ్యాయులతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులను నేర్పిన గురువులు జయ మేడంను, శనగ రామచందర్ రావు సార్ ను,శివ కుమారి మేడంను ఆత్మీయంగా సన్మానించి, సత్కరించారు.ఆత్మీయ సమ్మళనంలో ముందుగా పూర్వ విద్యార్థులు ఏడవ తరగతిలో వున్న బ్యాచ్ ఫోటో తో వున్న కేక్ ను కట్ చేయడం విశేషం.ఈ బ్యాచ్ విద్యార్థులు ఎక్కువ శాతం ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించడం విశేషం. సాధారణంగా ఆత్మీయ సమ్మేళనాలు ఎక్కువుగా ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులు నిర్వహించడం చూస్తుంటాం. కాని ప్రాథమిక స్థాయిలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంనిర్వహించడమనేది గొప్ప విషయం. గతంలో గట్టాయిగూడెం పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల గా కొనసాగింది. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజేష్, ఉస్మాన్,మనోజ్, సాయి కుమార్, క్రుష్ణప్రసాద్,అనీల్,ఆనంద్,వంశీ, కార్తీక్, ప్రుద్వీ, మల్లిఖార్జున్, అరుణ, శిరీష, సౌజన్య, శ్రీలక్ష్మి, హసీన, శిరీష, సునీత లు పాల్గొన్నారు.

## అసెంబ్లీ తీర్మానం చేసి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదించాలి

### బీసీ రిజర్వేషన్ల అమలుపై బిజెపిది ద్వంద్వ వైఖరి

### స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సిపిఎం ధర్నా




కొత్తగూడెం ఆర్సీ ,సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసి పంపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఆమోదం తెలపాలని, బీసీ రిజర్వేషన్ అమలుపై బీజేపీ రెండు నాలుకల ధోరణి విడనాడాలని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చిల్డ్రన్స్ పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ కి పంపితే గవర్నర్ పట్టించుకోకుండా రాష్ట్రపతికి పంపించారని రాష్ట్రపతి కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. పార్లమెంట్లో తెలంగాణ నుండి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా బిజెపి ప్రభుత్వం రెండు నాలుకల ధోరణిని అవలంబిస్తోందని విమర్శించారు. రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసినప్పుడు బిజెపి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపి పార్లమెంటుకు వచ్చేసరికి తిరస్కరిస్తున్నారు అని ఆరోపించారు. ముస్లింలు ఉండటం వలన బీసీ రిజర్వేషన్ బిల్లు సాధ్యం కాదని ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగిస్తేనే బీసీ రిజర్వేషన్ అమలు అవుతుందని చెప్పడం అంటే మైనార్టీల పట్ల బీజేపీ ప్రభుత్వం ఎంత వ్యతిరేకతతో ఉందో అర్థమవుతుందని అన్నారు. భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లు కులాల ఆధారంగా ఆర్థిక స్థితిగతులు ఆధారంగా రిజర్వేషన్లు పొందుపరిచారు తప్ప మతం ఆధారంగా రిజర్వేషన్లు లేవని ఈ మాత్రం జ్ఞానం బిజెపి నాయకత్వానికి లేదా అని ప్రశ్నించారు. అందుకని కేంద్ర బీజేపీ ప్రభుత్వం దోబూచులాటలు మాని న్యాయంగా బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో గెలిచిన బిజెపి ఎమ్మెల్యేలకు ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్ర బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కృషి చేయాలని లేని పక్షంలో తెలంగాణ సమాజం వారిని క్షమించదని అన్నారు. ముస్లింలలో దూదేకులు పకీర్లు రాళ్లు కొట్టుకునే పేదలు అత్తరు సాయిబులు బీసీ జనాభా కిందకు వస్తారని వీరు రిజర్వేషన్లకు అర్హులు కాదా అని ప్రశ్నించారు. అందుకని ప్రతి సమస్యను మతకోణంలో చూసే బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్లు కూడా వారి వంకర మతబుద్ధితోనే చూస్తున్నారని అందుకే బీసీ రిజర్వేషన్ల అమలుపై డొంకతిరుగుడు మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు అన్ని రాజకీయ పార్టీలు సంస్థలు వ్యక్తులను కలుపుకొని భవిష్యత్తు పోరాటానికి సిద్ధమవుతామని ఆయన తెలియజేశారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజె రమేష్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద చేసిన ధర్నాను అభినందిస్తున్నామని అదే సమయంలో బీసీ రిజర్వేషన్ సమస్య అనేది కాంగ్రెస్ బిజెపి మధ్య సమస్య కాకూడదని అందుకు కాంగ్రెస్ చిత్తశుద్ధితో వ్యవహరించి అఖిలపక్షాలని కలుపుకొని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు హితవు పలికారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల మద్దతు కూడగడితే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచడానికి అవకాశం ఉండేదని కానీ కాంగ్రెస్ ఆ దిశగా ఆలోచించలేదని వారు ఆరోపించారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇచ్చిన నేపథ్యంలో అందరినీ కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ పోరాటం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర కాంగ్రెస్ పై ఉందని వారు గుర్తు చేశారు. తెలంగాణలో ఉన్న బిజెపి ఎంపీలు బీసీ రిజర్వేషన్ బిల్లుపై తమ వైఖరిని ప్రకటించాలని వారు అసెంబ్లీలో ఆమోదం తెలపడం చిత్తశుద్ధితో అయి ఉంటే వారి కేంద్ర ప్రభుత్వంపై ఈ రాష్ట్రం నుండి గెలిచిన బిజెపి ఎంపీలు ఒత్తిడి తీసుకొచ్చి పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించేలాగా చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయను పక్షంలో తెలంగాణ ప్రజలు స్థానిక బిజెపి ఎంపీలకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ముస్లింల సాకుతో బీసీల రిజర్వేషన్ కు ఎసరు పెడుతున్న బిజెపి ప్రభుత్వం తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రిజర్వేషన్లు ఏ పద్ధతుల్లో అమలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని అన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయని అవి వారి కులము ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఉన్నాయని తెలంగాణకి వచ్చేసరికి ముస్లిం జనాభా సాకుగా చూపించి రిజర్వేషన్లు ఎగోడుతున్నారని దుయ్యబట్టారు.ఈ ధర్నా కార్యక్రమానికి బహుజన సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ తాండ్ర వెంకటేశ్వర్లు బి.ఎస్.పి కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురిమల శంకర్ మద్దతు తెలిపి మాట్లాడారు. భవిష్యత్తులో బీసీ రిజర్వేషన్ల సాధనకై సిపిఎం నిర్వహించే పోరాటంలో పాల్గొని మద్దతు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ భూక్య రమేష్ కొండబోయిన వెంకటేశ్వర్లు నాయకులు తులసీరామ్ హరికృష్ణ లింగయ్య లక్ష్మీ సత్య జలాల్ వై వెంకటేశ్వరరావు క్రాంతి మాధవి రాములు రఘు ముత్తేస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ నయీమ్ ఖురేషి పుట్టినరోజు వేడుకలు



**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురైషి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఓల్డ్ డిపో వద్ద ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు, అభిమానులు, మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎంతో మంది పేదలకు విద్యా, వైద్యం, పెళ్లిల్లో ఆర్థిక సహాయం అందజేస్తున్నారని, అనేక మందికి ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నారని వివరించారు.అనేక మందికి పెన్షన్లు ఇస్తూ,అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ఎంతోకాలంగా కాంగ్రెస్ నమ్ముకుని నయీమ్ ఖురేషికి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని అన్నారు. కార్పొరేషన్ లేదా ఎమ్మెల్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా,టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్,ప్రముఖ వ్యాపారవేత్త కాశీ విశ్వేశ్వరరావు,ఉర్దూఘర్ కార్యదర్శి మొహమ్మద్ షరీఫ్,రంజాన్ ఖాన్, ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎం. ఏ. రజాక్, పాషా భాయ్, అంజుమన్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి,సీనియర్ జర్నలిస్టు వహాబ్,ఏటియుసి నాయకులు బాబు జానీ ఖాన్,బీఆర్ఎస్ నాయకులు షమీవుద్దీన్, మొహమ్మద్ యాకుబ్ ఖాద్రి, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ సిరాజ్, నిసార్, జమాల్ ,హమీద్,అంకుష్ ఖాద్రి ఫరీద్, ఇబ్రహీం,అష్రఫ్, మొహమ్మద్ ఇక్బాల్,జునేద్ ఆలం ఖురేషి,జుబేద్ ఆలం ఖురేషి,రహీమ్ ఖురేషి (లడ్డూ),జైన్ కఖురేషి రామవరం మదీనా మజీద్ అధ్యక్షులు ఉస్మాన్,కార్యదర్శి అంకుష్, సయ్యద్ మోయిన్,తదితరులు పాల్గొన్నారు.

# మర్కోడులో ముత్యాలమ్మ బోనాలు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని శ్రావణమాసం సందర్భంగా మర్కోడు, జిన్నెలగూడెం గ్రామంలో మహిళలు ఉదయాన్నే తలంటు స్థానాన్ని ఆచరించి ఒక్క పొద్దు లో ఉండి ఆదివారం ముత్యాలమ్మకు ఘనంగా బోనాలు సమర్పించారు. సాంప్రదాయ బద్ధంగా బోనాలతో, డబ్బు మేళాలతో ప్రదర్శనగా బయలుదేరి గ్రామ శివారులోని ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని దేవుని వేడుకున్నారు.

# బోనాల వేడుకకు హాజరైన బీఆర్ఎస్ రాష్ట్రనేత సంజీవ్ నాయక్





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) :** శ్రావణమాస బోనాలను పురస్కరించుకొని ఇల్లందు పట్టణంలోని సత్యనారాయణపురంలో ఆదివారం నాడు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల కార్యక్రమానికి సత్యనారాయణపురం గ్రామప్రజల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ రాష్ట్రనేత సంజీవ్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు అమ్మవారికి గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన సంజీవ్ నాయక్ ఇల్లందు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని, కేసీఆర్ మరలా ముఖ్యమంత్రి పదవిని అలంకరించాలని కోరుకున్నట్లు సంజీవ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంజీవ్ నాయక్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంగనాథ్, పట్టణ ఉపాధ్యక్షులు ఎస్కె నబి, టేకులపల్లి ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ, బీఎస్ఆర్,లలిత్ పాసి, మూలగుండ్ల ఉపేందర్, పరికపల్లి రవి, చిన్నారి, ఇమ్రాన్, షఫీ, సత్యనారాయణపురం నాయకులు రఘువీరారెడ్డి, గోపి, పికె.శ్రీను, సైదులు, మదర్ బీ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారానికి అనుమతి కావాల్సిందే

## ఫ్లెక్సీ ఏర్పాటుకు సైతం అనుమతి

## ఒకరోజు మాత్రమే ఏర్పాటు

## నిలిపిన పాత ఫ్లెక్సీల మాటేంటి



**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్ ) –** అశ్వారావుపేట మున్సిపాలిటీ అయిన నాటి నుండి మున్సిపల్ చట్టాలు అనుసరించాల్సిందేనని తెలిసిన విషయమే.ఇదిలా ఉండగా వ్యాపార ప్రకటనలు చెయ్యాలనా రాజకీయ ఫ్లెక్సీలు ఏర్పాటు అనుమతి తీసుకొని ఏర్పాటు చేసుకోవాల్సింది గా మున్సిపల్ కమిషనర్ తెలిపారు.ప్రస్తుతానికి నాలుగురోజుల క్రితం ఒక వ్యాపార ప్రకటనలను ఆటో ద్వారా నిర్వహిస్తుండగా నిలిపి ఆ ఆటోకి 1000జరిమానా విధించారు.అయ్యే ముందుగా అనుమతి తీసుకున్న నిర్ణీత సమయం వరకు మాత్రమే ఫ్లెక్సీ ఉంచాలి. మరీ ఆటోలపై లౌడ్ స్పీకర్లతో ప్రచారం మాత్రం ప్రచారం చేయు వారు తీసుకోను కాల వ్యవధిని బట్టి రుసుము చెల్లించవలసినదిగా ఉంటుంది.ఫ్లెక్సీ గానీ వాహనాల ద్వారా ప్రచారం గానీ వ్యవధి అయిన వెంటనే తొలగించని ఎడల మున్సిపల్ సిబ్బంది తొలగించే అవకాశం లేకపోలేదు.అయితే గతంలో నిలిచి ఉన్న ఫ్లెక్సీలు ఇంకా దర్శనమిస్తున్న తరుణంలో వాటిపై ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



# ఘనంగా బోనాల వేడుకలు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆదివారం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో డప్పు వాయిద్యాల నడుమ బోనాల వేడుకలలో పాల్గొన్నారు.గ్రామదేవతలైన ముత్యాలమ్మ, బొడ్రాయి తల్లులకు నైవేద్యం సమర్పించి తమను పిల్లా పాపాలతో, అష్ట, ఐశ్వర్యాలతో, పాడి పంటలతో చల్లంగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య , జనరల్ సెక్రటరీ కొరిమి రాజకుమార్



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ ) –** శేషగిరిభవన్‌లో ఆదివారం ఉదయం కార్మికుల సమస్యల పై గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కొరిమి రాజకుమార్ గారు ప్రెస్ మీట్ నిర్వహించారు,అనంతరం కార్మిక సమస్యల పై మీడియా తో అధ్యకులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, సిఎండి,, డైరెక్టర్ల స్ట్రక్చర్ సమావేశం లో ఒప్పుకున్న పలు కార్మికుల సమస్యల పై వెంటనే సర్క్యులర్లు యాజమాన్యం విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మైనింగ్ , ట్రేడ్స్ మెన్ ఉద్యోగులు మెడికల్ అన్ఫిట్ అయితే వారికి సర్ఫేస్ లో సుటబుల్ జాబ్ ఇవ్వాలని , ఈపి ఆపరేటర్లకు. డి టు సి , సి టు బి గ్రేడ్ ఉద్యోగులకు వెకెన్సీస్ తో సంబంధం లేకుండా ప్రమోషన్ లు ఇవ్వడానికి, మారుపేర్ల విషయం పై అడ్వకేట్ జనరల్ దగ్గర ఉన్నందున యాజమాన్యం మారు పేర్ల సమస్యని వెంటనే పరిష్కారం అయ్యేవిధంగా ప్రభుత్వం తో పాటు అడ్వకేట్ జనరల్ ను సంప్రదించి సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం జరిగేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు.మొన్న జరిగిన మెడికల్ బోర్డు లో 55 మంది బోర్డు కి హాజరు అవ్వగా ఐదుగురు నీ మాత్రమే అన్ఫిట్ చేశారని మిగిలిన 50 మందికి మళ్ళీ మెడికల్ బోర్డు పెట్టాలని డిమాండ్ చేశారు.

# దశదిన కార్యక్రమంలా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## లక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించిన వెంకటరెడ్డి,మధు,సతీష్





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) :** బీరెల్లి శేషయ్య మాతృమూర్తి బీరెల్లి లక్ష్మీ దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు పాల్గొన్నారు.లక్ష్మి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,సొసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యల్లంకి చిన్న నాగేశ్వరావు,దుద్దుకూరి నరసింహారావు,తెలంగాణ ఉద్యమకారులు వేల్పుల నరసింహారావు,వరస్తపురపు శ్రీను, కొండెం జోగారావు,బానోతు రామ్ జి, సిరంశెట్టి భూపతి రావు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంచర్ల హరీష్ కుమార్,యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ, చెరుకుమల్లి నవీన్ కుమార్,మోదుగు సుగుణరావు, ఎండపల్లిచిట్టిబాబు, మందకిషోర్, రవికుమార్,తాల్లూరి రామారావు, కంచిపోగు రాజశేఖర్, రామకృష్ణ, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి చేనుకు మందు పిచికారి చేసిన యువకుడు మృతి



**ఆళ్లపల్లి , సూర్య (మేజర్ న్యూస్ ) –** పత్తి చేనుకు మందు పిచికారి చేసిన వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై సోమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం... ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాచనపల్లి గ్రామానికి చెందిన సంపంగి సిద్దు (17) గత రెండు రోజుల క్రితం ఓ యువకుడు పత్తి చేనులో పిచికారి చేయడానికి వెళ్ళాడు అని సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత వాంతులు చేసుకోవడంతో స్థానిక ఆర్.ఎం.పి దగ్గరికి తీసుకెళ్లి మరుసటి రోజు కుటుంబ సభ్యులకి అక్కడినుండి ఇల్లందు ఆర్.ఎం.పి వద్ద వైద్యం చేపించారని పరిస్థితి విసమించడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు.

# అంగన్వాడి అవస్థలు తీరేదెన్నడు...?

### -గోడలు లేని అంగన్వాడీలు, -గోడు వినే నాథుడు ఎవరు

**అశ్వరావుపేట ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్) -**




అశ్వారావుపేట మండల వ్యాప్తంగా అంగన్వాడి సమస్యల నిలయంగా మారాయి. ప్రహరీలు, ఆటవస్తువులు కల కనే స్థితి మరమ్మత్తుల కోసం ఏళ్ల నిరీక్షణనిధుల లేమితో సమస్యల ముప్పుఅశ్వరావుపేట, అశ్వరావుపేట మండలంలోని గాండ్లగూడెం, కన్నాయిగూడెం, గోపన్నగూడెం, కొండతోగు సహా అనేక అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భద్రత, సౌకర్యాల విషయంలో దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ప్రహరీలు లేక జంతువుల సంచారం, అనుకోని ప్రమాదాల భయం పిల్లల తల్లిదండ్రులను కలవరపెడుతోంది. ఆటవస్తువులు లేక నిరాశలో పిల్లల బాల్యం గడుస్తుండగా, భవనాల మరమ్మత్తులు ఏళ్ల తరబడి పెండిం గ్‌లోనే ఉన్నాయి.యువ ఎమ్మెల్యే చొరవతో కొన్నిచోట్ల టాయిలెట్ పనులు ప్రారంభమైనా, వాటి నాణ్యతపై గ్రామస్తుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పటిష్టమైన ఇటుకలు, సిమెంట్‌తో నిర్మించాలనే డిమాండ్ పెరుగుతోంది. మిగిలిన కేంద్రాలకు అయితే పనుల గాలీ లేదు, నిధుల కేటాయింపు జాడే లేదు.అంగన్వాడీ అధికారులు పలు దఫాలు సమస్యల జాబితా, నివేదికలు ప్రభుత్వానికి పంపినా, నిధుల విడుదల జరగకపోవడంతో పరిస్థితి కదలకుండా ఉంది. "ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించకపోతే చిన్నారుల భవిష్యత్తు చీకటిలో కలిసిపోతుంది" అనిగిరిజనులు,మహిళలు,తల్లిదండ్రులుకలెక్టర్‌ను వేడుకుంటున్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

### – ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రారావు.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం చెర్రీస్ రెస్టారెంట్ నందు ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య రాజకీయ చైతన్య సదస్సును సభాధ్యక్షులు వందనపు సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రారావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుంటూ, పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులకు అండగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు సోమశెట్టి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర్ జగదీష్ కుమార్, జిల్లా సమన్వయకర్త చారు గుండ్ల లక్ష్మి వెంకట నరసింహారావు, జిల్లా మెంబర్షిప్ ఇంచార్జ్ పసుమర్తి గోపాలరావు, నియోజకవర్గ ఇన్చార్జ్ పసుమర్తి వెంకట రామకృష్ణారావు, మాజీ ఎంపీటీసీ గంగిశెట్టి ప్రసాద్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసుదేవరావు, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మల్లూరు అంకమ్మరాజు, మండల కార్యదర్శి పోలిశెట్టి శ్రీ శివకుమార్ పట్టణ కార్యదర్శి వంటిపల్లి ఆదినారాయణ కోశాధికారి పెనుగొండ రమేష్, కొత్తూరు కోటేశ్వరరావు గుడిమెట్ల రామ కృష్ణ దోసపాటి ప్రసాద్, చవ్వా సన్నీ, వెంసూరు మండల అధ్యక్షులు నడి పల్లి వాసు, కల్లూరు మండల అధ్యక్షులు అనుమోలు శ్రీనివాసరావు, నడి పల్లి సతీష్ సత్తుపల్లి నియోజకవర్గ ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# బోనం తల్లికి భోగభాగ్యాలు మాకు

### -సంబురంగా ముత్యాలమ్మ బోనాల వేడుకలు.
### -ఆటపాటలతో సందడిగా మారిన పల్లెలు.

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

బోనం తల్లికి భోగభాగ్యాలు మాకు ఇవ్వు అంటూ ఖమ్మం రూరల్ మండలం ఏదిలాపురం మున్సిపాలిటీలో ఘనంగా ఆడపడుచులు ముత్యాలమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్నారు శ్రావణమాసం మూడవ ఆదివారం ప్రతి ఒక్కరికి సెంటిమెంట్ కావడంతో రూరల్ గ్రామంలోని ప్రతి వాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి డివిజన్లో ముత్యాలమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట ఇందిరమ్మ కాలనీ గుర్రాలపాడు తెల్లారిపల్లి రెడ్డిపల్లి సత్యనారాయణపురం తదితర ప్రాంతాలలో పెద్ద ఎత్తున మహిళలు ఉదయం నుంచి సాయంత్రం వరకు బోనాలతో ముత్యాలమ్మ దేవాలయం కు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు వేట పోతులు కోళ్లను అమ్మవారికి బలి ఇచ్చి తమ ఇష్టం మొక్కలు చెల్లించుకుని అమ్మవారికి అమ్మవారి దర్శించుకున్నారు





డీజే ఆటపాటలతో ప్రతి గ్రామంలో బోనాల జాతర కొనసాగింది అనంతరం కళ్ళు కావడీలు యాటపోతులు కోళ్లను దేవాలయాలు చుట్టూ తిప్పుతూ భక్తులు అమ్మవారికి బలిచ్చారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎక్కడ చూసినా బోనాల వేడుకలతో పల్లెలు సందడిగా మారాయి ఇతర గ్రామాలనుంచి వచ్చిన స్నేహితులు బంధువులతో గ్రామాలు జనసందోహంతో కిటకిటలాడాయి అటు మండలం ఇటు మున్సిపాలిటీలో ముత్యాలమ్మ బోనాల వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు సంబంధిత అధికారులు ఊపిరి పిలుచుకున్నారు.

## 11 మంది పేకాట రాయుళ్ళుఅరెస్ట్ 7 ద్విచక్ర వాహనాలు సీజ్

### -వైరా ఎస్సై పుష్పాల రామారావు వెల్లడి

**వైరా సూర్య మేజర్ న్యూస్::**




వైరా మండల పరిధిలోని కనకగిరి సిరిపురం గ్రామంలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ హైవే సమీపంలో డంపింగ్ యార్డ్ వద్ద పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేసి 13 మంది ని అదుపు లోకి కేసు నమోదు చేసినట్లు వైరా ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు. ఆదివారం సాయంత్రం విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు చేయగా కనకగిరి సిరిపురం స్టేజి పినపాకకు చెందిన 13 మంది పేకాట ఆడుతూ పట్టుపడ్డారని పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసి రూపాయలు 4250 నగదు ఐదు బైకులు రెండు స్కూటీ లను స్వాధీనం చేసుకుంన్నామని ఎస్ఐ పి రామారావు తెలిపారు. పంచనామా నిర్వహించి దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. నిజామాబాద్ ఈ సందర్భంగా ఎస్సైపి.రామారావు మాట్లాడుతూ మండలంలో పేకాట నిర్వహించే స్థావరాల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. పేకాట స్థావరాల వివరాలు తెలిసినవారు 8712659148 సెల్ నెంబర్ కు సమాచారం అందించాలని ఎస్సై పి రామారావు కోరారు.

## ఆంధ్రా కార్టూన్ పోటీల్లో విలేకరి సుభాని కార్టూన్ కు ప్రత్యేక బహుమతి

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-**




విశాఖపట్నం లోని నార్త్ కోస్టల్ ఆంధ్రా కార్టూనిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జులై లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీల్లో పాల్వంచ కు చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ షేక్ సుభాని కార్టూన్ కు ప్రత్యేక బహుమతి లభించింది.. ఆదివారం విశాఖపట్నం లో జరిగిన కార్యక్రమంలో షీల్డ్ తో పాటు నగదును నిర్వాహకులు అందించారు.రెండు రాష్ట్రాల్లోని 200 మంది కార్టూనిస్ట్ లు ఈ పోటీలో పాల్గొన్నారు... సహజంగా జరిగే సంఘటన ను దృష్టిలో ఉంచుకుని గీసిన కార్టూన్ కు ప్రత్యేక బహుమతి లభించింది..విశాఖ మాజీ ఎమ్మెల్యే చెరువు రామకోటయ్య, సత్యా విద్యా సంస్థలు డైరెక్టర్ డాక్టర్ శశిభూషన్ రావు సుభానికి బహుమతిని అందించారు.ఈ కార్యక్రమంలో నిర్వహకులైన కార్టూనిస్ట్ లు..రామశర్మ, టి ఆర్ బాబు, లాల్, ఓంకార్, జెన్నా లతో పాటు రెండురాష్ట్రాల్లోని వివిధ జిల్లాలకు చెందిన కార్టూనిస్టులు పాల్గొన్నారు..

## ఆంధ్రా కార్టూన్ పోటీల్లో విలేకరి సుభాని కార్టూన్ కు ప్రత్యేక బహుమతి

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-**







విశాఖపట్నం లోని నార్త్ కోస్టల్ ఆంధ్రా కార్టూనిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్య ంలో జులై లో నిర్వహి ంచిన రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీల్లో పాల్వంచ కు చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ షేక్ సుభాని కార్టూన్ కు ప్రత్యేక బహుమతి లభించింది.. ఆదివారం విశాఖపట్నం లో జరిగిన కార్యక్రమంలో షీల్డ్ తో పాటు నగదును నిర్వాహకులు అందించారు.రెండు రాష్ట్రాల్లోని 200 మంది కార్టూనిస్ట్ లు ఈ పోటీలో పాల్గొన్నారు... సహజంగా జరిగే సంఘటన ను దృష్టిలో ఉంచుకుని గీసిన కార్టూన్ కు ప్రత్యేక బహుమతి లభించింది..విశాఖ మాజీ ఎమ్మెల్యే చెరువు రామకోటయ్య, సత్యా విద్యా సంస్థలు డైరెక్టర్ డాక్టర్ శశిభూషన్ రావు సుభానికి బహుమతిని అందించారు.ఈ కార్యక్రమంలో నిర్వహకులైన కార్టూనిస్ట్ లు..రామశర్మ, టి ఆర్ బాబు, లాల్, ఓంకార్, జెన్నా లతో పాటు రెండు రాష్ట్రాల్లోని వివిధ జిల్లాలకు చెందిన కార్టూనిస్టులు పాల్గొన్నారు..

## 'దండి'కి మద్దులపల్లి సిపిఐ శాఖ శుభాకాంక్షలు

### – మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలవుతో సత్కారం

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**



సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ను మద్దులపల్లి సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎదులాపురంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేసి శాలవులతో సత్కరించారు. అలాగే 32వ డివిజన్లోని బాల గణేష్ నగర్ , 29 వ డివిజన్లోని బి.బి.ఆర్ , అవేర్ కాలనీవాసులు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కలిశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, వెంపటి సురేందర్, శాఖ సెక్రటరీ శ్రీరాములు, నాయకులు ఎస్ కే జానీ , కొప్పుల మంగయ్య ,శ్రీరాముల కృష్ణ ,వనపర్ల ఉపేందర్ ,మదన్ ,జ్ఞానేశ్వర్ , చారి ,దండి బాబు తదితరులు పాల్గొన్నారు.

# భూ పరిపాలనలో నూతన యుగం "భూ భారతి"




**– భూ భారతితో సౌకర్యాలు, ప్రయోజనాలు, సేవలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రకటించినట్లుగా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ధరణి పోర్టల్ స్థానంలో భూభారతి చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చింది. భూ భారతి వ్యవస్థ తెలంగాణలో భూ పరిపాలనలో నూతన యుగాన్ని ఆరంభించింది. రైతులు భూస్వాములు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ ద్వారా బోర్ రికార్డులను పరిశీలించవచ్చు. రిజిస్ట్రేషన్ శాఖ రెవెన్యూ శాఖ వ్యవసాయ శాఖలతో సమన్వయ కల్పించి ఒకే వేదికలో సమాచారం అందించడం దీని భూ భారతి ప్రత్యేకత భూ భారతి అనేది తెలంగాణ ప్రభుత్వ భూ రికార్డుల ఆధునీకరణ, డిజిటలైజేషన్ కోసం తీసుకొచ్చిన సమగ్ర ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్. దీని ముఖ్య ఉద్దేశ్యం భూమి యాజమాన్యం, పరిమాణం, స్థానం, రకాలు మొదలైన అన్ని భూ వివరాలను సులభంగా, పారదర్శకంగా ప్రజలకు అందించాలన్నది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.

**భూ భారతి ప్రధాన సౌకర్యాలు:**

డిజిటల్ రికార్డులు – పహాణీలు, పట్టాదారు పాస్‌బుక్స్, రిజిస్ట్రేషన్ వివరాలు, సర్వే నంబర్లు వంటి సమాచారం డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటుంది. భూక్షేత్ర మ్యాపులు – జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జిఐఎఫ్) ఆధారంగా గ్రామ స్థాయిలో టౌన్‌షిప్ మరియు సర్వే మ్యాపులు చూడగల సౌకర్యం. పౌర సౌకర్యాలు %–% రైతులు, భూస్వాములు తమ భూమి వివరాలను ఇంటి వద్ద నుంచే చూడగలరు, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సర్వే మరియు సరిహద్దులు %–% డ్రోన్ సర్వే, ఆధునిక టెక్నాలజీ ద్వారా భూమి సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించడ జరుగుతుంది. అప్డేట్ %ఆ% మార్పులు వారసత్వం, కొనుగోలు, అమ్మకం, విభజన, విలీనం వంటి మార్పులు తక్షణమే ఆన్‌లైన్‌లో అప్డేట్ అవుతాయి.

**భూ భారతి వలన ప్రయోజనాలు:**

భూ వివాదాలను తగ్గించడం, రికార్డులలో ఖచ్చితత్వం పెరగడం. అవినీతిని, మధ్యవర్తులను తగ్గించడం. పౌరులు, బ్యాంకులు, ప్రభుత్వ శాఖలకు భూమి సంబంధిత సమాచారం తక్షణం అందుబాటులో ఉంచబడతాయి. రుణాలు, సబ్సిడీలు, భూ హక్కుల నిర్ధారణ వంటి కార్యక్రమాలలో సులభతరం అవుతాయి.

**భూ భారతి సేవలు:**

పహాణీలు ( ఆర్ ఓ ఆర్ 1బి) , భూమి మ్యాపులు, పట్టాదారు పాస్‌బుక్, భూమి సర్వే వివరాలు వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. భూ భారతి, తెలంగాణలో భూ రికార్డుల నిర్వహణలో సాంకేతిక విప్లవానికి సంకేతం. ఇది కేవలం ప్రభుత్వ యంత్రాంగం పనిని సులభతరం చేయడమే కాదు, ప్రజలలో పారదర్శకత, నమ్మకం పెంపొందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తోందని మండల తహసిల్దార్ సూర్యనారాయణమూర్తి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైన ఉబ్బనరామ కృష్ణ.

**కల్లూరు, ఆగష్టు 10 (సూర్య న్యూస్ )**



ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అంతర్జాతీయ సధస్సుకు కల్లూరు పట్టణ అంబేద్కర్ నగర్ కి చెందిన ప్రముఖ న్యాయవాది ఉబ్బన రామ కృష్ణ ఎంపికైన్నారు. ఆగష్టు 16 న వియాత్నం రాజధాని హనోయ్ లో జరగనున్న సదస్సులో పాల్గొనున్నారు. ఈరోజున ఖమ్మం లో జరిగిన ఓ కార్యక్రమంలో ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో అయన చేసిన సేవలను అధికారులు కొనియాడారు. అంతర్జాతీయ సదస్సుకు కల్లూరు పట్టణవాసి వెళ్లడం ఎంతో అభినందనీయమని పలువురు అభినందించారు. రామకృష్ణ చేస్తున్న సేవలకు, మంచితనానికి దక్కిన అరుదైన గౌరవమని అన్నారు. అనంతరం ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్సు టీఎస్ –3 ఏరియా డి.ఆర్.ఎమ్ కె.శ్రీనివాసరావు, ఖమ్మం డివిజనల్ మేనేజర్ ఏ.సంతోష్ రెడ్డి, టీ.ఎమ్ కె.నర్సింహారావు రామకృష్ణ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముగ్గురుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

### స్టేషన్ హౌస్ ఆఫీసర్– డి హరిత



**కల్లూరు, ఆగస్ట్10(సూర్య న్యూస్):**

ఏడో తారీఖు మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు కల్లూరు స్వాగత్ రెస్టారెంట్లో బేయర్ ఆగ్రో మందుల కంపెనీ యొక్క వార్షికోత్సవ సందర్భంగా మీటింగ్ నిర్వహించారు. మీటింగ్ అనంతరం ఇచ్చిన విందులో పాల్గొన్న వాచ్యా నాయక్ తండాకు చెందిన బానోతు ప్రసాద్ ను లింగాల గ్రామానికి చెందిన దేవరపల్లి వెంకటరావు ,మట్టూరి రాజేష్, దేవరపల్లి అశోక్ ముగ్గురు వ్యక్తులు కులం పేరుతో దూషించారని ఫిర్యాదు చేయగా కులం పేరుతో దూషించి, అవమాన పరిచినందుకు గాను ముగ్గురు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి హరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసును ఏసిపి రఘు ఆధ్వర్యంలో దర్యాప్తు చేయనున్నట్టు తెలిపారు.

## ఇనపనూరి సునందరావు ని పరామర్శించిన పోట్రూ ప్రవీణ్

**కల్లూరు ఆగస్ట్10(సూర్య న్యూస్):**



గత కొంతకాలంగా డయాబెటిస్ తో బాధపడుతున్న మండల పరిధి ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన ఇనపనూరి సునందరావు హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకొని పరామర్శించిన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగితెలుసుకున్న పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బి ఆర్ ఎస్ యువ నాయకులు పోట్రు ప్రవీణ్.

## చెలరేగిపోతున్న దొంగలు



**– సింగరేణి గృహ సముదాయాల్లో వరుస చోరీలు**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి సింగరేణి కార్మికులు నివసించడానికి ఏర్పాటు చేసిన పి.వి నరసింహారావు గృహసమదాయాల్లో ఆరు నివాసాలలో శనివారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. 1)ఎం.సీ–6 బ్లాక్ 62వ గదికి చెందిన అఖిల్ (అండర్ మేనేజర్) నివాసంలో 1/2 కేజీ వెండి, 7000 రూపాయలు నగదు. 2) ఎం.సి– 6 బ్లాక్ 65వ గదికి చెందిన శీలం.రాజు (ఫోర్ మెన్) నివాసంలో 18 వేల రూపాయల నగదు. 3)ఎం.సి–4 బ్లాక్ 48వ గదికి చెందిన అశోక్ (ఫోర్ మెన్) నివాసంలో 4 తులాల బంగారం, 50 తులాల వెండి, 20 వేల రూపాయల నగదు. 4)ఎం.డి – 20 బ్లాక్ 277 వ గదికి చెందిన ఎండి సాదిక్ (పంప్ ఆపరేటర్) నివాసంలో బంగారు బ్రాస్లెట్,3 తులాల పట్టీలు, 6 తులాల వెండి. 5) ఎం.డి–20 బ్లాక్ 275 వ గదికి చెందిన కె.సుధాకర్ (జనరల్ మజ్దూర్) నివాసంలో 4 తులాల బంగారం, 20 తులాల వెండి, 30 వేల రూపాయల నగదు. 5)ఎం.డి–19 బ్లాక్ 258వ గదికి చెందిన నరసింహారావు (ఈ.పీ ఆపరేటర్) నివాసంలో 1 తులం బంగారం, 2తులాల వెండి దొంగతనం జరిగినట్టు బాధితులు తెలిపారు. తక్కువ సమ యంలోనే వరుసగా మూడవ చోరీ కావడంతో సింగరేణి కార్మికులు భయాందోళనకు గురవుతున్నారు. బాధితుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.శ్రీహరి తన సిబ్బందితో కలిసి సీసీ కెమెరా దృశ్యాలు, నేరగాళ్ళ వేళ్ళ ముద్రలు సేకరించి క్లూస్ టీం సకారంతో కేసు దర్యాప్తు ప్రారంభించారు.




## పెద్ద తండాలో తీజ్ వేడుకలు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండలో తీజ్ సంబురాలను బంజారా లు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. దీనికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, షేక్ జానీ, సైదులు, గడ్డ, అశోకరెడ్డి, తమ్మినేని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల పరామర్శ

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



ఖమ్మం రూరల్ మండలం అరేంపుల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త హోరికట్ల వీరబాబు ఇటీవల కాలం లో రోడ్డు ప్రమాదం లో మృతి చెందినరు విషయం తెలుసుకున్న పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకి అండగా ఉంటానని మాట ఇచ్చిన 100000/– లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించినరు. ఈ కార్యక్రమంలో బెల్లం వేణు, బానోత్ కృష్ణ నాయక్, బానోత్ వీరన్న, బానోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ పండుగ ను ఘనంగ నిర్వహించిన వరంగల్ క్రాస్ రోడ్ శ్రీ రామ్ నగర్ వాసులు

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామ్ నగర్ వాసులు తీజ్ పండుగ ను ఘనంగ నిర్వహించడం జరిగింది. ఈ పండుగ బంజారా సంస్కృతి,సాంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలను తెలియజేయుటకు ప్రతి సంవత్సరం శ్రావణ మాసం లో తొమ్మిది రోజులు పెండ్లి కానీ అమ్మాయిల చేత గోధుమలను బుట్టలో నానబెట్టించి మొలక వచ్చేంత వరకు ఉంచి తొమిదవ రోజు చెరువు లో నిమర్జనం చేయడం ఈ పండగ యొక్క ప్రత్యేకత. ఈ తొమ్మిది రోజులు బంజారా సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయుటకు ఆటలు పాటలు బంజారా చరిత్ర ను తెలియజేయడం పాడి పంటలు సంవృద్ధి గా ఉండాలని, వర్షాలు కురవాలని మరియు అందరి ఆరోగ్యాలు బాగుండాలని బంజారా ప్రజలు కోరుకుంటారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మద్దులపల్లీ



మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,కమిటీ సభ్యులు మాజీ ఎం పి పి బానోత్.శ్రీనివాస్, జర్పుల .వీరన్న, బి.రామారావు,బి. వస్యా,బి .నెహ్రూ, బి.రవి,డి.లాలు,డి .రాములు, బి.శోభన్,డి.వీరన్న, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా చావా వారి రిసెప్షన్ వేడుకలు

**వైరా సూర్య మేజర్ న్యూస్:ు-**
చావాశ్రీనివాసరావు జ్యోతి దంపతుల కుమారుడు సాయి సృజన్ వివాహం షర్మిల రాణి తో శుక్రవారం వివాహం నందిగామలో ఘనంగా జరిగింది ఆదివారం శబరి గార్డెన్లో రిసెప్షన్ వేడుకలు నిర్వహించారు రిసెప్షన్ వేడుకల్లో నవ దంపతులను అతిథులంతా పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఇరు కుటుంబాలకు చెందిన చేకూరి వారి చావా వారి కుటుంబ సభ్యులు నూతన వధూవరులను ఆశీర్వదించారు నూతన వధూవరులను రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు అనంతరం విచ్చేసిన అతిధులు నూతన వధూవరులు సాయి సృజన్ షర్మిల రాణి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బోర్ర రాజశేఖర్ మిట్టపల్లి నాగి దార్నా రాజశేఖర్ మాజీ ఎంపీపీ కట్టా కృష్ణాజిల్లా స్వరూప రాణి దంపతులు మాది నేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు కోదండ



రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు చింతోజు నాగేశ్వరరావు చింతలపూడి వెంకటేశ్వరరావు చింత నిప్పు వెంకటయ్య పెనుగొండ ఉపేందర్ రావ్ మిట్టపల్లి శ్రీనివాసరావు జీవి కృష్ణారావు తాళ్లపల్లి కృష్ణ బండారుపల్లి రవి చెరుకూరి శ్రీనివాసరావు ఊరుకొండ వెంకటేశ్వరరావు వై బుచ్చి రామారావు చల్లా కృష్ణారావు నాళ్ళ నాగేశ్వరరావు చింతలపూడి వెంకటేశ్వరరావు గుంటి రవి వజినేపల్లి సునీత మిట్టపల్లి మహాలక్ష్మి అతిథులు బంధువులు బంధుమిత్రులు రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.

# జవహర్ ఎత్తిపోతల పథకం మధిర నియోజకవర్గానికి గేమ్ ఛేంజర్

## - జవహర్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉంది

## - రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం జిల్లా మధిర మండలంలోని వంగవీడులో జవహర్ ఎత్తిపోతల పథకాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. జవహర్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ పథకం మధిర నియోజకవర్గానికి గేమ్ ఛేంజర్ అని కొనియాడారు. ఈ పథకానికి రూ.630 కోట్లు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. పథకం టెండర్లు కూడా పూర్తి అయినట్లు స్పష్టం చేశారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఒక సంవత్సరంలో పూర్తి చేయాలని వేదికపై నుంచే అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు ఒక ఏడాదిలోనే పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. ఈ స్కీమ్ ద్వారా 33 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయని స్పష్టం చేశారు. భట్టి విక్రమార్క అత్యంత కష్ట కాలంలో నాడు శాసనసభలో కాంగ్రెస్ పార్టీ జెండా నిలబెట్టారని గుర్తుకు చేశారు. ప్రతిపక్షనాయకుడిగా కేసీఆర్‌ను గడగడ లాండి ంచిన నాయకుడు భట్టి అని కొనియడారు. గత ప్రభుత్వంలో ఉన్న వారు రూ.7 లక్షల కోట్లు అప్పు చేసిపోయారని, దీంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉందన్నారు. వారు చేసిన అప్పులకు వడ్డీలు, అసలు కట్టాలని, మరోవైపు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలనే క్లిష్టమైన పరిస్థితుల్లో చాలా సమర్ధవంతంగా ఆర్థిక శాఖను భట్టి విక్రమార్క నడిపిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల కృషి వల్లే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్నారు. అందుకోసమే భట్టి విక్రమార్కకి రెండు పదవులు, పొంగులేటికి శ్రీనివాస్ రెడ్డికి, తుమ్మల నాగేశ్వర్ రావుకు పవర్ ఫుల్ పదవులు వచ్చాయన్నారు. రాష్ట్రాన్ని నడిపించేది ఉమ్మడి ఖమ్మం జిల్లానే అని తాను, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అనుకుంటామని సరదా వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన శాఖలు అన్ని ఇక్కడి మంత్రులకే ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఇర్రిగేషన్ సీఈ రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ.....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని పందిళ్లపల్లిలో ఆదివారం మహిళలు ముత్యాలమ్మ తల్లి కి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. డీజే సౌండ్ డప్పువా యిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పిం చారు. గ్రామ పెద్ద రేకం వెంకటేశ్వర్లు,ేంకం అచ్చయ్యలు గ్రామ దేవతలకు ప్రధాన బోనం చెల్లించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతలకు బొడ్రాయికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు నాగసురారెడ్డి అలవాల జనార్ధన్ లింగం రాధాకృష్ణ మేకల తిరుపతి మేకల సత్యనారాయణ మందటి వెంకటేశ్వర్లు మండే రామలింగయ్య ఆనం ప్రబాకరరెడ్డి బ్రహ్మారెడ్డి మండే బాబు బాల వెంకట్ కొమ్మినేని వెంకటేశ్వర్లు అలవాల ఆదినారాయణ అలవాల నాగేశ్వరావు ఎడ్ల భద్రయ్య లింగం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
కామేపల్లి మండల పరిధి లోని గోవింద్రాల గ్రామ పంచాయతీ కార్యాల యలలోరైతు బీమా పథకా నికి సంబంధించి కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని. మండల వ్యవసాయ అధికారిని బానోతు తారా దేవి కోరారు. అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ యూరియా వాడకం. పత్తి వరి పంటలపై రైతులకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో పొన్నెకల్ వ్యవసాయ విస్తరణ అధికారి జి ఉష కొమ్మినేని పల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి. భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు భావుసింగ్, రైతులైన భుక్య బీమా ,బోడా మంగేజీ నాయక్ , హట్కర రాంబాబు , మాలోత్ బావ్సింగ్ , లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ పి కాలువకు గండి



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధిలో కుంచపర్తి శివారులో ఎన్ ఎస్ పి కాలువకు గండిపడి జలాలు వృధాగా పోవటమే కాకుండా సమీపంలోని పంట పొలాలు నీట మునిగి పోయాయి సాగు చేసే పంట పొలాలు నీట మునగటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు కాలువకు గండి పడి జలాలు వృధాగా పోయాయి సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత అధికారులు కాలువ నీటి ఆంధ్ర వైపుకు మరలించి మరమ్మతులు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి డి ఈ మరిఅన్న ఎం.ఆర్.ఓ మాణిక్యరావు వ్యవసాయ శాఖ అధికారి రామ్ మోహన్ సమంత అధికారులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగులు పంపిణీ

-ప్లాస్టిక్ బ్యాగుల స్థానంలో జ్యూట్ బ్యాగులు వాడదాం

-ప్లాస్టిక్ సంచులు- పర్యావరణ కు ఎంతో ప్రమాదం -డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు

**ఖమ్మం వైద్య విభాగం సూర్య:**

ఖమ్మం నగరంలోని కూరగాయలు మార్కెట్ వద్ద కొనుగోలుదారులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 కు పైగా జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడకం వలన కలిగే ప్రమాదంపై కొనుగోలుదారులకు వివరిస్తూ ఇంకా మనం ప్లాస్టిక్ వాడితే ప్లాస్టిక్ ప్రపంచ జెండాగా ఉండే అవకాశం ఉంది దీనిని అరికట్టకపోతే రానున్న రోజుల్లో ఎంతో ప్రమాదకరంగా మారి మానవాళికి కాకుండా జీవరాశులకు ఉనికి కి కూడా ఎంతో ప్రమాదకరం, అందువల్ల ఈ ప్లాస్టిక్ స్థానంలో జ్యూట్ బ్యాగులు వాడడం వల్ల పర్యావరణానికి ఎలాంటి ప్రమాదం ఉండదు కావున ప్రతి ఒక్కరూ జ్యూట్ బ్యాగులు మాత్రమే వాడి ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధిద్దాం , ప్లాస్టిక్ నిషేధిత కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లి ప్లాస్టిక్ రహిత దేశంగా మారెందుకు




మన వంతుగా కృషి చేద్దాంఅని డాక్టర్ బొల్లి కొండ శ్రీనివాసరావు వినియోగదారులకు, యువతకు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు దుర్గా నాగేశ్వరరావు ఎం కృష్ణమూర్తి మరియు డాక్టర్ డి పి సి రావు మరియు కె విశ్వేశ్వరరావు ,కే వర్ధన్ రావు, వి వెంకయ్య మరియు అయ్యదేవర రాంబాబు తదితరులు పాల్గొన్నారు






















# ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎన్నికల సంఘం భాధ్యత సక్రమంగా నిర్వర్తించాలి..!

## – గింజల నరసింహారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

కామేపల్లి. సూర్య మేజర్ న్యూస్



భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఇచ్చిన ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రాణాధారం. ప్రతి పౌరుడు తన ఓటు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటాడు. ఈ ప్రక్రియలో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమిషన్ ఈసీ.పాత్ర అత్యంత కీలకం. అయితే, ఇటీవల ఎన్నికల కమిషన్ వ్యవహరించే తీరు, దాని స్వతంత్రతపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాహుల్ గాంధీ గారు మొన్న కర్ణాటకలోని మహాదేవపురం నియోజకవర్గంలో జరిగిన ఓట్ల అక్రమాలను ఆధారాలతో బహిర్గతం చేశారు. లక్షకు పైగా ఓట్లు తారుమారు చేయబడినట్లు ఆయన ఆరోపించారు. ఈ సంఘటన ఒక్కటే కాకుండా, దేశ వ్యాప్తంగా కూడా ఇలాంటి అక్రమాలు జరిగి ఉండొచ్చని ప్రజలకు అర్థమవుతోంది.ఎన్నికల కమిషన్ నిజాయితీని నిరూపించుకో వాలంటే, రాహుల్ గాంధీ గారు కోరినట్లు సీసీ కెమెరా రికార్డులు, మరియు ఓటర్ల జాబితాలను బహిర్గతం చేయాలి. ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం నిలబెట్టడం ఈసీ యొక్క బాధ్యత.భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు రక్షణలో, ఎన్నికల ప్రక్రియ పారదర్శకతలో, సుప్రీం కోర్ట్ కూడా సుమోటోగా స్పందించాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం ఒక రాజకీయ నాయకుడి పోరాటం మాత్రమే కాదు, దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తును కాపాడే ప్రయత్నం. చేయాలని ఆయన అన్నారు.

# సిపిఎం సీనియర్ కార్యకర్త పోతురాజు పుల్లయ్య మృతి..

## -ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి ఆగష్టు 10)మండలం ఉసిరికాయలపల్లి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ కార్యకర్త పోతురాజు పుల్లయ్య(40) ఆదివారం మృతి చెందారు. గత మూడు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పోతురాజు పుల్లయ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, దాసరి మల్లయ్య, మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ సందర్శించి మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర, భూస్వామ్యులకు నిర్బంధాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగిన ఈ ప్రాంతంలో అమరజీవుల బాటలో పోతురాజు కుటుంబం నడిచిందన్నారు. తండ్రి పోతురాజు కోటయ్య పార్టీ సభ్యుడుగా తదుపరి పుల్లయ్య పార్టీ సభ్యుడుగా, శాఖ కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులకు గెలుపుకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోతురాజు పుల్లయ్య కడవరకు పోరాడారని ఆయన మృతి కుటుంబానికే కాక పార్టీకి కూడా తీరని లోటన్నారు. పుల్లయ్య ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మృతునికిక భార్య దేవి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈకార్య క్రమంలో పార్టీ మండల నాయకులు వజ్జా రామారావు, శాఖ కార్యదర్శులు తేజావత్ చందర్, దాసరి సైదులు, నాయకులు పచ్చిపాల రమేష్, వెంకన్న, నరసయ్య, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, మూడు మోహన్. జాల సాంబ, మృతుడి సోదరులు సైదులు, నాగార్జున్ అంతిమయాత్రలో బంధువి ౹త్రులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న కోరం కనకయ్య మల్లిబాబు యాదవ్

ఖమ్మం (సూర్య బ్యూరో):





ఆదివారం నాడు పలు కార్యక్రమాలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ పాల్గొని నూతన వదూ వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బాదావత్ నాగరాజు కుమారుడుజయంత్ రుషి(2) బుధవారం నాడు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మరణించడం తో జరిగిన ఐదవ రోజు కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు మల్లి బాబు యాదవ్ పాల్గొని బాలుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అతి చిన్న వయసులో బాలుడు మరణించడం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిలించిందని, ఆ లోటు పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు ఉదయం కామేపల్లి మండలం, గరిడేపల్లి గ్రామానికి చెందిన లేతాకుల మహబూబ్ రెడ్డి – అరుణ ల కూతురు భవిత– సునీల్ రెడ్డి( కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన వడియాల వెంకటరెడ్డి – లేటు పద్మ ల కుమారుడు) ల వివాహం కె ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. మరియు కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన చెరుకూరి వెంకన్న -అనసూర్య ల కూతురు, కామేపల్లి మాజీ పి ఎ సి ఎస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు మేనకోడలు దేవికా రాణి -జయంత్ చౌదరి( కారేపల్లి మండలం కారేపల్లి గ్రామానికి చెందిన గాలి వెంకట రంగారావు రమాదేవి ల కుమారుడు) ల వివాహం హరిత గార్డెన్స్ ఖమ్మంలో వైభవంగా జరిగింది. మరియు పండితాపురం గ్రామానికి చెందిన వేముల బుచ్చాలు – ఎల్లమ్మల కుమారుడు నాగేంద్రబాబు సంస్మరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇంకా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, మేకల మల్లికార్జున్ రావు, గుజ్జర్లపూడి రాంబాబు బానోత్ వీరనాగులు, భూక్యా వీరన్న, భూక్యా రవి, గుగులోత్ నగేష్, దారవత్, ప్రేమ్,శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాదు, భూక్య నాగేంద్రబాబు, అంబడిపూడి సత్యం, చల్ల మల్లయ్య, బానోత్ శ్రీను గుగులోతు కిషన్, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్,జక్కంపూడి వెంకటేశ్వర్లు మరియు బంధుమిత్రులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

మధిర, సూర్య మేజర్ న్యూస్:





సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘ మైదయంద్ ముఖ్య అనుచరులు రేపాకుల రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మధిర పట్టణంలోని ఆదరణ సేవా ఫౌండేషన్ లో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి ఆదివారం అన్నదాన నిర్వహించా రు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి అన్నదా నానికి కావలసిన ఏర్పాటును చేసిన రామకృష్ణ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు రామకృష్ణ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరె న్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతో షాలతోఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.

# మండలంలో మాజీ ఎమ్మెల్యే కందాళ పర్యటన



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం పర్యటించారు. ముజ్జుగూడెం, నేలకొండపల్లి తదితర గ్రామాలలో పర్యటించారు. ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు.మృతుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.అనంతరం కార్యకర్తలతో ప్రత్యేకంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య,సొసైటీ చైర్మన్ లు నాగుబండి శ్రీనివాసరావు,కోటి సైదారెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, నాయకులు మరికంటి రేణుబాబు,షేక్ హుస్సేన్, కమదన ప్రవీణ్, యలమంద, మాదాసు ఆదాం,సిద్దయ్య,కుక్కల సామేల్,అనగాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో పల్లెలలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు ...

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి ఆగష్టు 10) మండల పరిధిలోనే విశ్వనా థపల్లి, ఎర్రబోడు గ్రామాలలో ఆదివారం గ్రామస్తులు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని, పశుపక్షాదులకు ఎలాంటి విపత్తు రావద్దని కోరుకుంటూ గ్రామ దేవతలకు కుల మతాలకతీతంగా గ్రామస్తులు బోనాలు సమర్పించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఊరేగింపుగా తరలివచ్చి బొడ్రాయి (నా బీశిల) వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ప్రదర్శనగా ముత్యాలమ్మ తల్లి ఆలయ వద్దకు చేరుకొని ముత్యాలమ్మ తల్లి కి బోనాలు తో నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారికి మొక్కిన మొక్కులను చెల్లిస్తూ మేకపోతులు, కోళ్ళ కోసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తోపాటు మరి కొంత మంది గ్రామస్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

# ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా కృషి...

**-డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**
**-630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ**
**-సంవత్సర కాలంలో జవహర్ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి, -సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలిస్తాం**
**-బనకచెర్ల ప్రాజెక్టు అన్ని దశలలో అడ్డుకుంటాం**
**-630 కోట్ల రూపాయలతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి మంత్రులతో కలిసి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం.**



**మధిర సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి కృష్ణ, గోదావరి జలాలను వినియోగించుకుంటూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించేందుకు వంగవీడు వద్ద 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయి లతో కలిసి అయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాగార్జునసాగర్ 3వ జోన్ లో ఉన్న ఆయకట్టుకు 2వ జోన్ నుంచి సాగు నీరు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పాలకులకు అనేక సార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు. మధిర ప్రాంతంలో కట్టలేరు, వైరా, మున్నేరు నదులు ప్రవహిస్తున్నా నీరు మనకు అందలేదని అన్నారు.కట్టలేరు ప్రాజెక్టు ఆధునికరణ పూర్తి చేశామని అన్నారు. 2012 ప్రాంతంలో జవహర్ ఎత్తిపోతల పథకానికి మంజూరు ప్రతిపాదనలు సమర్పించామని, గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం దృష్టికి ఈ ప్రాజెక్టు తీసుకుని వచ్చి, సర్వే నిర్వహించి, నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మధిర ప్రాంతంలో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడి ఉన్నారని, నీటిని సద్వినియోగం చేసుకుంటేనే ఇక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. చిరకాలం గుర్తుండే అద్భుతమైన ప్రాజెక్టుకు నేడు శంకుస్థాపన చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు అయన తెలిపారు. పాలేరు నుంచి సత్తుపల్లి వరకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారానే పంటలు పండుతున్నాయని అన్నారు. ప్రతి రోజూ 11 టీఎంసీల నీరు ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా పనులు చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 20 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని, నాగార్జునసాగర్ చివరి ఆయకట్టు సాగు నీరు అందేలా పోరాటాలు కొనసాగించాలని అన్నారు. జలవనరుల శాఖ నుంచి కోర్టు వరకు అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ రాయలసీమ ప్రాజెక్టులు, బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 7



మండలాలను ఏపి కు కట్టబెట్టడం అన్యాయమని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని, తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసిన తర్వాత, వరద జిల్లాలో మన హక్కు తేలిన తర్వాతే కింది రాష్ట్రాలు ప్రాజెక్టుల గురించి ఆలోచించాలని ఆయన అన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతంతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు. మధిర ప్రాంతా నికి గేమ్ చేంజర్ గా జవహర్ ఎత్తిపోతల పథకం ఉంటు ందని అన్నారు. 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులను సంవత్సరం లోపు పూర్తి చేయాలని మంత్రి సంబ ంధిత ఇంజనీరింగ్ అధికారులను







ఆదేశించారు. జవహర్ ఎత్తిపోతల పథక ం ద్వారా 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతు ందని, వైరా నదిలో 120 రోజులలో 4 టీఎం సీలు ఎత్తిపోసెలా ఈ ప్రాజెక్టు రూప కల్పన చేశామని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 190 ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉంటుందని దీనికోసం ప్రత్యేకంగా 45 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. మధిర మండలంలో 13 వేల ఎకరాల, ఎర్రుపాలెం మండలంలో 19 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. గత పాలకులు చేసిన అస్తవ్యస్త పాలన కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చితికి పోయిందని, అటువంటి సమయంలో ఆర్థిక శాఖ, విద్యుత్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ సీఎం అద్భుతంగా పనిచేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని, అదే సమయంలో పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పుష్కలంగా గోదావరి నది జలాలు తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకంగా పనిచేస్తుందని, గోదావరి నది బోర్డు నుంచి సిడబ్ల్యుసి వరకు ప్రతి దశలో ఆ ప్రాజెక్టును అడ్డుకుంటామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో గత పాలకులు చేసిన అవినీతి కారణంగానే ఆ ప్రాజెక్టు కూలిపోయిందని జస్టిస్ కమిషన్ రిపోర్ట్ అందించిందని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ దిండి, సీతారామ, పాలమూరు, దేవాదుల ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ప్రతి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. భూ భారతితో పేద రైతులకు న్యాయం చేశామన్నారు. రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. రూ. 1200 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. వంగవీడుకు డబల్ రోడ్ వేస్తామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జోన్ 3 లో ఉన్న బ్రాంచీ కేనాల్ మీద మధిర, ఎర్రుపాలెంలో 33 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నా నీరు సరిగ్గా అందక రైతులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని తెలిపారు. 630 కోట్ల 30



లక్షల రూపాయలను ఖర్చు చేసి జవహర్ ఎత్తిపోతల పథకం నిర్మించడం ద్వారా ఆంధ్ర తో సంబంధం లేకుండా జోన్ 3 ఆయకట్టు జోన్ 2 పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. గోదావరి నీటిని పాలేరు తీసుకొని వచ్చి కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్న 33 వేల ఎకరాల రెండు పంటలు పండుతూ సస్యశ్యామలంగా పండించడం కోసం ఈ స్కీం ఉపయోగపడుతుందని అన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, ఉగాది నుండి రేషన్ కార్డు ద్వారా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మొదటి విడత కింద 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేద వాడికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు







అందుతుందని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా డబ్బులు పడుతున్నాయని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను గత పాలకులు మోసం చేశారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామని అన్నారు. వరి పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని బియ్యం గా మార్చి పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. వైద్య , విద్యా, వ్యవసాయ రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. తక్కువ ఖర్చు 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే దిశగా జవహర్ ఎత్తిపోతల పథకం ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బలోపేతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఇర్రిగేషన్ సీఈ రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యుత్ అంతరాయం..

**-ఖమ్మం ఏదులపురం మున్సిపాలిటీ - పెద్దతండా, టీచర్స్ కాలనీ సాయి ప్రభాత్ నగర్,బిబిఎం స్కూల్, రేస్ నగర్, చైతన్య నగర్.**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఉదయం 9:00 గం నుండి 12:00 వరకు విద్యుత్ అంతరాయం. 33/11 KV పెద్ద తండా సబ్స్టేషన్ నందుగల 11kv పెద్ద తండా ఫీడర్ లో మయింటెన్స్ కలదు, కావున పెద్ద తండా గ్రామపంచాయతీ, నాయుడు పేట,సాయి ప్రభాతనగర్, టీచర్స్ కాలనీ, బి బి ఎం స్కూల్ రోడ్డు,ఆర్ఎస్ నగర్, చైతన్య నగర్ గ్రామపంచాయతీల పరిధి లలో విద్యుత్ సరఫరా కి అంతరాయం ఉంటుంది ,కావున గృహ వినియోగదారుల ,ఇండస్ట్రియల్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ ఏఈ ప్రభాకర్ తెలుపుతున్నారు

# ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి....

-డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

-విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

-మధిర ఇండోర్ స్టేడియంను సందర్శించి క్రీడాకారులతో ముచ్చటించిన డిప్యూటీ సీఎం, మంత్రులు







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కి కల్పిస్తున్న సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని, ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర నియోజక వర్గం పర్యటనలో భాగంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి మధిర ఇండోర్ స్టేడియం సందర్శించారు. స్టేడియం లో క్రీడాకారులతో ముచ్చటించారు. రోజు క్రీడ సాధన కు వస్తున్నారా ఏమైనా అవసరాలు ఉన్నాయా అంటూ స్టేడియం స్థితిగతుల పై ఆరా తీసారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలి ఆత్మవిశ్వాసం, ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు. ఉత్తమ ప్రతిభ, ప్రభుత్వం ద్వారా క్రీడల్లో రాణించే క్రీడాకారులకు తప్పక ప్రోత్సహం అందించడం జరుగుతుందని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆనందాన్ని ఇస్తాయని తెలిపారు. క్రీడల వలన గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి కి వెళ్ళవచ్చని సూచించారు. క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య, ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని వివరించారు. యువతకు క్రీడల పట్ల ప్రోత్సాహం ఇచ్చే దిశగా, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోనే యువతకు అందుబాటులో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తుందని, ఎంతో మంది మట్టిలోని మాణిక్యాలను బయటకు తేవచ్చని ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, క్రీడలను నిర్వహించేందుకు లైటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్ ను అభినందించిన సామాజిక ఉద్యమ నేత లింగాల రవికుమార్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్ గారిని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ జాతీయ అధ్యక్షులు సామాజిక ఉద్యమ నేత లింగాల రవికుమార్ అభినందించారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ పీవీ శ్రీనివాస్ విద్యార్థి యువజన ఉద్యమ నాయకుడిగా అనేక ఉద్యమాలు నిర్వహించి జర్నలిస్టుగా ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక దశాబ్దాలుగా ఎంతో కృషి చేశారని సమాచార హక్కు చట్టం కమిషనర్ గా ప్రజలకు ప్రభుత్వం ద్వారా పారదర్శకమైన పాలన అందించే సమాచారాన్ని ప్రజలకు అందించడంలో ప్రభుత్వ అధికారులు జవాబుదారీ తనాన్ని పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పీవీ శ్రీనివాస్ ప్రధాన భూమిక పోషిస్తారని లింగాల రవికుమార్ అభిప్రాయపడ్డారు సీనియర్ జర్నలిస్ట్ పీవీ శ్రీనివాసు ను ఆర్టిఐ కమిషనర్ గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి లింగాల రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు

## జూబ్లీపుర పద్మావతి నగర్ లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరం లోని జూబ్లీపుర,పద్మావతి నగర్ లో బోనాలు పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలందరూ భక్తి శ్రద్ధలతో అమ్మ వారికి బోనాలు సమర్పించారు.

శ్రావణ మాసంలో అత్యంత పవిత్రంగా బావించే బోనాల పండుగ సందర్భంగా నైవేద్యాలతో బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా శ్రావణమాసం ముత్యాలమ్మ జాతర

– ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్.



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలంలో వరంగల్ క్రాస్ రోడ్ లో బొడ్రాయి శ్రావణమాసం మూడవ ఆదివారం సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే విధంగా వెంపటి రవి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. డప్పుల చప్పులతో పోతురాజుల విన్యాసాలతో మహిళలంతా అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని సామూహికంగా ఆలయానికి చేరుకొని చీర సారెలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వెంపట్ రవి మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే విధంగా గంగమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తున్నామని పాడిపంటలు సమృద్ధిగా పండేలా ఆశీర్వదించాలని, మానవుల కు తాగునీరు సంతృప్తిగా అందాలని, మున్నేరు ఉగ్రరూపం దాల్చకుండా మానవ వనరులకు ఎటువంటి నష్టం కలగకుండా చూడాలని ముత్యాలమ్మ తల్లిని వేడుకున్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ జాతర వరంగల్ క్రాస్ రోడ్ ఏదులాపురం మున్సిపాలిటీ గ్రామ పెద్దలువెంపటి రవి, వెంపటి వెంకన్న, బొల్లగాని వెంకటేశ్వర్లు, చిమ్ముల ప్రసాద్ రెడ్డి, మెట్టి వీరయ్య, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, గుర్రం రాకేష్ రెడ్డ, పొన్నం రాము, సత్తెల ధనమూర్తి, కాతం రాము తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎడ్ల బండి విగ్రహాన్ని డిప్యూటీ సీఎంకు కు అందజేసిన మండల కాంగ్రెస్ నాయకులు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



ఎర్రుపాలెం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఎడ్ల బండి విగ్రహాన్ని, జవహర్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు, మండలం కాంగ్రెస్ నాయకులు ఎడ్ల బండి విగ్రహాన్ని బహుమతిగా అందించారు. రైతు ఆరు కాలం కష్టపడి పండించిన పంటను బహుమతి ద్వారా ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఓ పక్క శ్రావణమాసంలో గ్రామ దేవత ముత్యాలమ్మ,బోనాలు కార్యక్రమం ఉన్న రైతులు వాయిదా వేసుకుని పెద్ద ఎత్తున వంగవీడు జవహర్ ఎత్తుపోతల పథకానికి తరలి వెళ్ళటం విశేషం. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమి రెడ్డి సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాలా రామకృష్ణ,కిసాన్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్, యర్రమల పూర్ణచంద్రారెడ్డి, మీడియా చైర్మెన్ మల్లెల లక్ష్మణరావు, కడియం శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకట నరసయ్య,యన్నం పిచ్చిరెడ్డి, గుడేటి బాబురావు, పంబి సాంబశివరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీను, బుర్ర వెంకటనారాయణ, కర్నాటి సుధాకర్ రెడ్డి, నంద్రు జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 11 ఆగష్టు 2025

## ఎంపీ వద్దిరాజు సరూర్ నగర్ శ్రీ ఖిల్లా మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
బీసీలలో చైతన్యం బాగా పెరిగిందని తమ న్యాయమైన హక్కుల సాధనకు పోరాడుతున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఎంపీ రవిచంద్ర ఆదివారం సరూర్ నగర్ (ఎన్టీఆర్ నగర్)శ్రీఖిల్లా మైసమ్మ తల్లిని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్ధార్ పుటం పురుషోత్తమ రావుతో కలసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎల్బీనగర్-దిల్ సుఖ్ నగర్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యాన అమ్మ వారికి బోనాలు సమర్పించి పండుగ చేశారు.ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై తన గోత్ర నామంతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ఎల్బీనగర్ - దిల్ సుఖ్ నగర్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత పదేళ్లుగా మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి పండుగ చేస్తుండడం సంతోషదాయకం అన్నారు.రైతు బిడ్డలమైన మున్నూరుకాపులం పది మందికి అన్నం పెట్టి ఆకలి తీర్చేవాళ్లమని చెప్పారు.మనం మరింత సంఘటితమై ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ రాజ్యాధికారం దిశగా వడివడిగా అడుగులేద్దామన్నారు.మైసమ్మ తల్లి కరుణాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్థిల్లాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు మనసారా ఆకాంక్షించారు. ఎంపీ రవిచంద్రను సర్ధార్ పుటం పురుషోత్తమ రావు,దేవస్థానం ఛైర్మన్ కుంచారపు సురేందర్,ఎల్బీనగర్-దిల్ సుఖ్ నగర్ సంఘం అధ్యక్షులు ఆనంతుల నవీన్, ప్రధాన కార్యదర్శి చక్రం నాగరాజు, కోశాధికారి అకినేపల్లి వేణు తదితరులు పూలమాల, శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలోసంఘం ముఖ్య నాయకులు పులిపాటి త్రివేది, తోట రాజు, ఎక్కా రమేష్ గోపాల బాలరాజు, పులిపాటి దామోదర్,మాలి కరుణాకర్, జన్నాయికోడే జగన్మోహన్, ఆరే క్రాంతి, అనికేత్, ఆంజనేయులు, ప్రవీణ్, సురేష్, చిరంజీవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా "జై మైసమ్మ తల్లి జైజై మైసమ్మ తల్లి","వర్థిల్లాలి వర్థిల్లాలి మున్నూరుకాపుల ఐక్యత వర్థిల్లాలి"," జిందాబాద్ జిందాబాద్ వద్దిరాజు రవిచంద్ర న్న జిందాబాద్"అంటూ నినాదాలు చేశారు.

## ముదిగొండ గ్రామ దేవత ముత్యాలమ్మతల్లి బోనాలు ఎత్తిన మున్నూరుకాపు ఆడపచులు





**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్**
ముత్యాలమ్మ అమ్మవారు 101 గ్రామదేవత స్వరూపాల్లో ముత్యాలమ్మ ఒకరు . ఖమ్మం జిల్లా ముదిగొండ గ్రామ దేవతైన శ్రీముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించడం అనేది తెలంగాణలో ఒక సంప్రదాయంగా ఎప్పట్నుంచో వస్తోంది . గ్రామ దేవతను పూజించడం , అమ్మవారి ఆశీర్వాదాలు స్వీకరించడం అనవాయితీ . కోలాహలంగా , మేళ తాళాలు , భాజబజంత్రీల నడుమ ఇంటి కొత్త కోడళ్లు , ఆడపచులు బోనాలు ఎత్తుకున్నారు . ఆదివారం మున్నూరుకాపు ముదిగొండ గ్రామ అధ్యక్షుడు చెరుకూరి ఉపేందర్ ఆధ్వర్యంలో మున్నూరుకాపులు ఐఖమత్యంగా ఇంటింటి నుంచి ఆడపచులు బోనాలు ఎత్తుకున్నారు . అత్యంత భక్తి శ్రద్ధలతో మున్నూరుకాపు మహిళామణులు నృత్యాలు చేశారు . దారి మధ్యలో ఊరి నడిబొడ్డున ఉన్న బొడ్రాయి వద్ద , కట్టమైసమ్మ అమ్మవారి వద్ద , బ్రహ్మంగారి దేవాలయం వద్ద భక్తులు పెద్ద ఎత్తున సందర్శించుకున్నారు . కొబ్బరికాయలు కొట్టారు . ఈ పండుగలో భక్తులు బోనాలను దేవికి సమర్పించారు . కొత్త కుండలలో బియ్యం , పసుపు , ఇతర నైవేద్యాలు వండి వార్చి దేవికి సమర్పించి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు .



ప్రాచీన కాలంలో తట్టు , పొంగు , ఆటలమ్మ వంటి వ్యాధులు రాకుండా ముత్యాలమ్మ పూజించే వారు . కానీ కోవిడ్-19 నేపథ్యంలో భవిష్యత్తులో అలాంటి మహమ్మారులు , వేరియంట్ల నుంచి కాపాడాలని కోరుకున్నారు . ఈ ఏడాది ఎలాంటి ప్రకృతి విపత్తులు సంభవించకుండా మంచి వర్షాలు కురవాలని... వ్యవసాయ పంటలు అధిక దిగుబడులు ఇవ్వాలని భక్తులు అమ్మవారిని మొక్కుకున్నారు . పాడి - పంట వృద్ధిలోకి వచ్చి రైతులకు మంచి ఆదాయాలు రావాలని ఆకాంక్షించారు . చిన్నా పెద్దా అన్న తేడా లేకుండా అన్ని వయస్సుల అతివలు , ప్రత్యేకించి పురుషులు , యువత సైతం అత్యంత సంతోషంగా గడిపారు . వివాహానంతరం అత్తివారింటి వెళ్లిన , వృత్తి , వ్యాపకాలు , దూర ప్రాంతాల్లో ఉండే మహిళా సోదరీమ ణులు కనీవినీ ఎరుగతి రీతిలో ఒక రోజు ముందే స్వగ్రామాలకు విచ్చేసి తమ సోదరులకు రక్షాబంధన్ కట్టేసి ప్రేమను చాటుకున్నారు . కుటుంబ ంతో కలిసి సంతోషంగా గడిపి పాత జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు .

## ప్రతి పిల్లవాడికి మందు అందించాలి - వైద్య శాఖ

### - నేడు నులి పురుగుల నివారణ దినోత్సవం.



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం గా ఆగస్టు 11న తీసివ్యా ప్తంగా నిర్వహించబడు తుంది. రక్తహీనత, బల హీనత, ఎదుగుదల లోపం వంటి ఇబ్బందు లు పిల్లలకు నులిపు రుగులు వలన ప్రధాన కారణాలవుతున్నాయి. నులిపురుగుల నివారణకు ఆగస్టు 11వ తేదీని అల్లిపురుగుల దినోత్సవం గా ప్రకటించారు. పెనుబల్లి మండలం లో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు అంగన్వాడీ సెంటర్లలో ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ( డబ్ల్యూహెచ్ఓ ) సిఫార్సు చేసిన ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ చేపట్టారు. పెనుబల్లి మండలం మొత్తం 1473 పిల్లలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 171 కేంద్రాలలో నుదుపులకు టాబ్లెట్లు పంపిణీ జరుగుతుందని మండల ఆరోగ్యశాఖ ప్రకటించింది. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆశ అంగనవాడి సిబ్బంది పిల్లలకు తప్పనిసరిగా మందు అందించాలని లంక సాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## అంగరంగ వైభవంగా తీజ్ పండుగ ఉత్సవాలు

### -బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏదులపురం మున్సిపాలిటీ పెద్ద తండా పట్టణ అధ్యక్షుడు బానోత్ మోహన్ తీజ్ పండుగ నిర్వహించారు.



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బంజారా సోదరి,సోదర్లు అందరూ కలిసి పెద్దతండ, పెద్దతండ కాలనీ లో తీజ్ పండుగ ఉత్సవాలు ఘనం గా నిర్వహహించుట జరిగింది. ఈ పండుగ బంజారా సంసృతి,సాంప్రదాయలు ప్రతిభించెలా విధంగా తొమ్మిది రోజులు నిర్వహించి పెద్దతండ నుండి కాల్వ ఒడ్డు వరకు వెళ్లి మున్నేరు లో నిమజ్జనం చేయుట జరిగింది.

## కిండ్లీ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ..



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
కిండ్లీ రూరల్ వెల్ఫేర్ సొసైటీ వారు ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్స్, ఆదివారం పంపిణీ చేశారు. కిండ్లీ సొసైటీ గౌరవ అధ్యక్షులు యం. శారద మాట్లాడారు. పేద పిల్లలకు సొసైటీ అండగా ఉంటుందని అన్నారు. విద్యార్థులు చదువులో కష్టపడి చదువుకుని రాణించాలని అన్నారు. మెరిట్ విద్యార్థులకు సొసైటీ మరింతగా చేయూతనందిస్తుందని అన్నారు. 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు అనిల్ కుమార్,మల్లెల శ్రీనివాసరావు, సొసైటీ సభ్యులు కృష్ణారెడ్డి, జయమ్మ, కనకవల్లి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బోనాల పండుగ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఆదివారం బోనాల పండుగ వైభవంగా నిర్వహించారు . అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని 47వ డివిజన్ బొక్కలగడ్డ ప్రాంతం నుండి శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పూజారి ఉప్పి సాయి ఆధ్వర్యంలో డప్పు వాయిద్యలతో , మేళా తాళాలతో , శివశక్తుల నృత్యాలతో ఊరేగింపుగా వచ్చి ముస్తాఫ్ నగర్ లో ఉన్న ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు . దీంతో ఆలయ ప్రాంతంలో సందడి నెలకొంది.

# పెన్షనర్ల జేఏసీ మహాధర్నాను జయప్రదం చేయండి



**టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు**

**అళ్లపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ ) –** పెన్షనర్ల జేఏసీ మహాధర్నాకు టిపిటిఎఫ్ నాయకులు హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెన్షనర్లకు ఉద్యోగాలు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కూడా అమలు చేయలేదని పెన్షనర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, పెండింగ్ బిల్లులు, డీఏలను, పిఆర్సి ని వెంటనే విడుదల చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలని 398 టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అంగన్వాడి అవస్థలు తీరేదేన్నడు...?




**గోడలు లేని అంగన్వాడీలు**

**గోడు వినే నాథుడు ఎవరు**

**అశ్వారావుపేట ఆర్ సి , సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట మండల వ్యాప్తంగా అంగన్వాడి సమస్యల నిలయంగా మారాయి.ప్రహరీలు, ఆటవస్తువులు కల కనే స్థితి మరమ్మత్తుల కోసం ఏళ్ల నిరీక్షణ నిధుల లేమితో సమస్యల ముప్పు అశ్వారావుపేట, అశ్వారావుపేట మండలంలోని గాండ్లగూడెం, కన్నాయిగూడెం, గోపన్నగూడెం, కొండతోగు సహా అనేక అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భద్రత, సౌకర్యాల విషయంలో దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ప్రహరీలు లేక జంతువుల సంచారం, అనుకోని ప్రమాదాల భయం పిల్లల తల్లిదండ్రులను కలవరపెడుతోంది. ఆటవస్తువులు లేక నిరాశలో పిల్లల బాల్యం గడుస్తుండగా, భవనాల మరమ్మత్తులు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయి.యువ ఎమ్మెల్యే చొరవతో కొన్నిచోట్ల టాయిలెట్ పనులు ప్రారంభమైనా, వాటి నాణ్యతపై గ్రామస్తుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పటిష్టమైన ఇటుకలు, సిమెంట్‌తో నిర్మించాలనే డిమాండ్ పెరుగుతోంది. మిగిలిన కేంద్రాలకు అయితే పనుల గాలీ లేదు, నిధుల కేటాయింపు జాడే లేదు.అంగన్వాడీ అధికారులు పలు దఫాలు సమస్యల జాబితా, నివేదికలు ప్రభుత్వానికి పంపినా, నిధుల విడుదల జరగకపోవడంతో పరిస్థితి కదలకుండా ఉంది. "ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించకపోతే చిన్నారుల భవిష్యత్తు చీకటిలో కలిసిపోతుంది" అని గిరిజనులు, మహిళలు, తల్లిదండ్రులు కలెక్టర్‌ను వేడుకుంటున్నారు.

# సత్యనారాయణపురం అమ్మవారి బోనాలలో పాల్గొన్న సంజీవ్ నాయక్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** శ్రావణమాస బోనాల సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తల ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ్ నాయక్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని,కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి గా రావాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంజీవ్ నాయక్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంగనాథ్, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు ఎస్.కె నబి, టేకులపల్లి ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ, బి.ఎస్.ఆర్, లలిత్ పసి,మూలగుండ్ల ఉపేందర్, పరికపల్లి రవి, చిన్నారి, ఇమ్రాన్, డాక్టర్ ,రఫీ, డాక్టర్ పాషా,పురం నాయకులు రఘు వీరారెడ్డి, గోపి, పి.కె.శ్రీను, సైదులు,మదర్ బీ, భాగ్య పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సన్మానించిన టిఎన్టియుసి నాయకులు



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్ ) –** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను టిఎన్టీయుసి నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆదివారం భద్రాచలం పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను సారపాక లోని ఐటిసి గెస్ట్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర టిఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి పోటు రంగా రావు,ఐటిసి టి ఎన్ టి యుసి అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, కార్యవర్గ బృందం మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ భద్రాచలం ప్రాముఖ్యతను టిఎన్టియుసి నాయకులు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి ఐటిసి లో వరుసగా రెండవసారి గెలుపొందిన టి ఎన్ టి యు సి కి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో బూర్గంపాడు తెలుగుదేశం అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు, టి ఎన్ టి యు సి నాయకులు గల్లా నాగభూషయ్య, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎట్టపాక నియోజకవర్గ నాయకులు పాటి చలపతిరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, ఐటీసీ టీఎన్టీయూసీ కార్యవర్గ సభ్యులు చిలంకూరి సంజీవరావు, పిడుగు కొండలరావు, కుందే టి శ్రీనివాస్, మిన్న కంటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలులి

**బోనాల వేడుకలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ సిలివేరి సత్యనారాయణ**



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) :** ఇల్లందు పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీ వాసులు ఆదివారం నిర్వహించిన బోనాల వేడుకకు బిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ సభ్యులు, పట్టణ మాజీ అధ్యక్షులు సిలివేరి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బోనాల వేడుకల్లో ఆర్అండ్ఆర్ కాలనీ ప్రజలతో కలిసి సిలివేరి సత్యనారాయణ అమ్మవారికి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రావణమాస బోనాలు నా ఆర్అండ్ఆర్ కాలనీవాసులతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇల్లందు పట్టణం, నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి సంపూర్ణ అనుగ్రహం ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్టు బీఆర్ఎస్ పార్టీ ఉద్యమనేత, జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ఆర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుని పర్యటన



**అశ్వారావుపేట లో బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మండల స్థాయి నాయకుల సమావేశం**

**విభజన గాయాల స్మృతి దినం, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో దేశభక్తి జ్వాలలు రగిలించాలి**

**అశ్వారావుపేట టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ ) –** అశ్వారావుపేట పట్టణంలోని శ్రీ సత్యసాయి కళ్యాణ మండపంలో అశ్వారావుపేట మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విభజన గాయాల స్మృతి దినం మరియు హర్ ఘర్ తిరంగా మండల స్థాయి కార్యశాల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశంలో బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 14ను జాతీయ పార్టీ ఆదేశాల మేరకు విభజన గాయాల స్మృతి దినంగా పాటించాలన్నారు. దేశ విభజన సమయంలో వేలాది హిందువులు ప్రాణాలు కోల్పోయిన త్యాగాలను ప్రజలకు వివరించి, వారి త్యాగాలను స్మరించాలన్నారు.ఆపరేషన్ సింధూర్ ను గుర్తుచేస్తూ, జమ్మూ–కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై దాడి చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను, భారత సైన్యం ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసి వీర పరాక్రమాలను ప్రపంచానికి చాటిందని అన్నారు. ఈ విజయాలు ప్రజలకు తెలియజేసేలా తిరంగా ర్యాలీలు నిర్వహించాలని సూచించారు.ఆగస్టు 15న ప్రతి ఇంటిపై, ప్రతి ప్రభుత్వ కార్యాలయంపై జాతీయ జెండా ఎగురవేయడానికి బిజెపి బూత్ స్థాయి, మండల స్థాయి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, ఆగస్టు 13న యువమోర్చా ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహించి, స్వాతంత్ర ఫలాలు, సైన్యం యొక్క శౌర్య గాథలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మెట్ట వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శులు రాయుడు ఆంజనేయులు, పమిడి లక్ష్మీనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎప్పిటి కొండ, మండల ఉపాధ్యక్షులు నైనవరపు రాజేష్, మండల కార్యదర్శులు శీమకుర్తి తాతా శ్రీనివాసరావు, మేడవరపు కృష్ణ చైతన్య, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు రావిక్రింది కుమార్ రాజా, బుడిపుటి శ్రీను, శీమకుర్తి సుబ్బారావు, పెదమళ్ళ పుల్లారావు, వేముల శ్రీను, తానికొండ రాంబాబు, మహేష్, నడిపల్లి చందు, పాండ్రంకి కనకరాజు, మహిళా మోర్చా నాయకులు బాణాల సునీత, పచ్చినీల సుమలత, వారా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.